
# టీసీఏ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా

# డా. కూరపాటి ప్రదీప్

## జిల్లా కార్యదర్శిగా వీరేష్ గౌడ్ ఎంపిక





**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా ప్రైవేట్ వైద్య రంగంలో తన విశేష సేవలతో ప్రముఖ వైద్యులుగా గుర్తింపు పొందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు, న్యాయవాది, సమాజ సేవకులు డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటికి మరో ప్రతిష్టాత్మక ఘనత దక్కింది. డాక్టర్ ప్రదీప్ కుమార్ ను తాజాగా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరం గురవరెడ్డి ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి ఖమ్మం విచ్చేసి డాక్టర్ ప్రదీప్ ను వీరేశ్ గౌడ్ ను సత్కరించి అభినందించారు. హెచ్ సి ఎ లో జరిగిన అవినీతి, అక్రమాల గురించి డాక్టర్ విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రికెటర్లను ప్రోత్సహించడానికి టిసిఎ ఎల్లప్పుడూ ముందుంటుందని గత 30 సంవత్సరాలుగా హెచ్ సి ఎ లో జరిగిన అవినీతిని ఖండించారు. ఇక నుంచి టి సి ఎ గ్రామీణ స్థాయి నుంచి క్రికెటర్లను ప్రోత్సహిస్తుందని పారదర్శకంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా వారు చెప్పారు. డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసిన రాష్ట్ర సభ్యులందరికీ విజయ్ చందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు .వీరేష్ గౌడ్ మాట్లాడుతూ ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఖమ్మం జిల్లా టిసిఎ ఖమ్మం క్రికెటర్ల సెలక్షన్ జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా విజయచందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఎంపికైన డాక్టర్ ప్రదీప్ గారికి ఖమ్మం లోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

